# సంక్షేమ సర్కారుకు అండగా నిలువాలి

- అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌తోనే..
- బీఆర్ఎస్‌కు యాదవుల సంపూర్ణ మద్దతు
- యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- పీర్జాదిగూడలో యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి

పీర్జాదిగూడలో యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

యాదవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న యాదవులు, నాయకులు

**పీర్జాదిగూడ, నవంబర్20:** సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాదవ, కురుమ సోదరులకు గొర్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. సోమవారం పీర్జాదిగూడలోని ఎంకేబీఆర్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ పాశం శశిరేఖ బుచ్చియాదవ్ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం మంత్రి పలు డివిజన్‌లలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి, మేయర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవులు కార్పొరేటర్ సమక్షంలో మంత్రి మల్లారెడ్డికి యాదవులు పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు విశేష ఆదరణ లభిస్తుందన్నదని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వస్తూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పెంపకాన్ని పోత్సహించేందుకు వారి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే యాదవుల కుల దైవమైన కొమరవెల్లి మల్లన్న ఆలయం ఎంతో అభివృద్ధి చేశారన్నారు. సంక్షేమ సర్కారు అయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మీరంతా అండగా నిలువాలని ఆయన కోరారు. మూడోసారి ముఖ్యమంత్రిగా విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనకు భారీ మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శశిరేఖ బుచ్చియాదవ్, కో ఆప్షన్ సభ్యులు, యాదవ సంఘం ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

**మేడ్చల్, నవంబరు 20:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలల కార్యదర్శి టీవీ రెడ్డి సూచించారు. కళాశాలలో సోమవారం బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానం వెబ్ డెవలప్‌మెంట్, మిషన్ లెర్నింగ్, ఏఈ, ఐవోటీ తదితర సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. 142 మంది విద్యార్థులు 24 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలను బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, డైరెక్టర్లు సరోజారెడ్డి, అనురాగ్ రెడ్డి, హెచ్‌వోడీ సరిత, పీర్వో రవిసుధాకర్, ఏవో డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి, హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

## కృత్రిమ మేధస్సు డాటా రంగాలకే అధిక ప్రాధాన్యత

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 20:** ప్రపంచంలో కృత్రిమ మేధస్సు, డేటా రంగాలకే అత్యధిక ప్రాధాన్యత ఉన్నట్లు ప్రముఖ విద్యావేత్త అబ్దుల్ భారీ తెలిపారు. మండల పరిధి వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో డేటా స్ట్రక్చర్స్‌పై కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు సోమవారం వర్క్‌షాప్ జరిగింది. ప్రతి విద్యార్థి డేటా స్ట్రక్చర్‌లు, అల్గారిథమ్‌ల రూపకల్పనపై విశ్లేషణ జరుపాలని చెప్పారు. కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాల్లో అనుభవం కలిగిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ విష్ణుమూర్తి, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ బీవీవీ శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న అబ్దుల్ భారీ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు

## కీసర, చీర్యాల్‌లో భక్తుల సందడి

**కీసర, నవంబర్ 20:** కార్తీకమాసంలో కావడంతో కీసర మండలం చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంతో పాటు కీసరగుట్ట భక్తులతో కోలాహలంగా మారింది. చీర్యాల్ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సత్యనారాయణ వ్రతాలను ఆచరించారు. కీసర గుట్ట ఆయలంలో గర్భాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలను నిర్వహిస్తున్న భక్తులు

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**మేడ్చల్, నవంబరు 20:** మండల పరిధిలోని నూతన్‌కల్ గ్రామానికి మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు రూరల్ ఏఈ ప్రకటనలో తెలిపారు.11కేవీ నూతన్‌కల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల సరఫరా నిలిపిస్తున్నామన్నారు. గ్రామ పరిధిలోని గృహ, వ్యవసాయ, పరిశ్రమ కనెక్షన్లకు కరెంట్ ఉండదని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కీసర, నవంబర్ 2:** బైక్‌పై అదుపు తప్పి గుంతలో పడడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మేడ్చల్‌కు చెందిన నరేందర్ సోమవారం తెల్లవారుజామున ఉదయం తన బైక్‌పై మేడ్చల్ నుంచి కీసర వైపు వస్తుండగా యాద్గార్‌పల్లిలోని కల్వర్టు వద్ద అతని బైక్ అదుపు తప్పి ఒక్కసారిగా నీటి గుంతలో పడి మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సెక్యూరిటీ సూపర్‌వైజర్ అదృశ్యం

నాగరాజు(ఫైల్)

**జవహర్‌నగర్, నవంబర్ 30:** సెక్యూరిటీ సూపర్‌వైజర్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... జవహర్‌నగర్‌లోని ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలో రావు నాగరాజు, భార్య చంద్రకళ, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. నాగరాజు(38) యాప్రాల్‌లోని ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 13న నాగరాజు నైట్ డ్యూటీకి వెళ్లాడు ఈ క్రమంలో అతని భార్య అమ్మమ్మ మరణవార్త తెలువగా అంత్యక్రియల కోసం దమ్మాయిగూడకు వెళ్ళింది. తిరిగి చంద్రకళ ఈనెల 18న ఇంటికి రాగా భర్త కనిపించలేదు. దీంతో ఆమె ఫోన్ చేయగా స్పందించలేదు. అతని ఆచూకీ కోసం వెతికినా సమచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి మల్లారెడ్డితో విభేదాలు లేవు..

యాదగిరికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్:** కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో తమకు ఎలాంటి విభేదాలు లేవని బోడుప్పల్ 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ల అనిత భర్త యాదగిరి స్పష్టం చేశారు. స్థానిక నాయకులతో ఉన్న విభేదాల కారణంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డితో స్థానిక నాయకులకు మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో దానగళ్ల యాదగిరి సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో దానగళ్ల యాదగిరి పార్టీలో చేరారు.

## కీసరలో పట్టుబడ్డ రేషన్ బియ్యం

**కీసర,నవంబర్ 20:** రేషన్ బియ్యాన్ని కీసర పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నాగారం, దమ్మాయిగూడ, జవహర్‌నగర్ ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించి.. కీసర మీదుగా భువనగిరి ప్రాంతానికి టాటా ఏసీ వాహనంలో తరలిస్తున్న సురేశ్‌ను కీసర పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి నాలుగు టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు. అతడిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.


**Format C-1**
(for Candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **CH.MALLA REDDY,** R/o. H.No.1-03- 057, Jayanagar Colony, New Bowenpally, Secunderabad- 500 011.

Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS -2023**

*Name of Constituency:

**043 - MEDCHAL ASSEMBLY CONSTITUENCY.**

**I CH. MALLA REDDY,** (name of candidate) a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (S) | Sections (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1. | Hon'ble VIII Metropolitan Magistrate, Medchal | 973/2022 | Pending | 342, 353, 201, 203, 504, 506, 379/ RW 34 IPC Allegation in the complaint was wrongful confinement, Assult, False information Insult, Criminal Intimidation & theft |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & punishment imposed | | Maximum Punishment Imposed |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency

**Sd/- (CH. MALLA REDDY)**